జగనన్నతోనే పేదలకు మేలు

- పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి
- నవరత్నాలు బాగున్నాయి..
- గడప గడపకూ మన ప్రభుత్వంతో లబ్ధిదారుల సంతోషం


తనకల్లు: గేమేనాయక్ తండాలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి


గాండ్లపర్తిలో లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

తనకల్లు: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పలువురు లబ్ధిదారులు కొనియాడారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా పథకాలు అందించడం హర్షణీయమని తెలిపారు. సీఎం జగన్‌కు అండగా ఉంటామని పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గేమేనాయక్ తండా, పోమేనాయక్ తండా, మోతుకులకుంట తండా, గద్దలబండ తండా, వేపలపల్లి తండాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సిద్దారెడ్డికి గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి ఎంత మేరకు లబ్ధి చేకూరిందో వివరిస్తూ, అందుకు సంబంధించిన బుక్‌లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. తమకు వలంటీర్ల ద్వారా అన్ని పథకాలు అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. తండాల్లో పలు వీధులకు సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు గిరిజనులు తెలిపారు. మిగిలిపోయిన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలకు నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఇళ్ల స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేసి, లబ్ధిదారులకు అందజేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో దాదాపు 98 శాతం హామీలను ఇప్పటికే నెరవేర్చినట్లు పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్, ప్రభుత్వం మీద అనవసర విమర్శలు చేస్తున్న చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో పట్టిన గతే 2024 ఎన్నికల్లోనూ పడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ పూల నరసింహులు, సర్పంచులు కృష్ణారెడ్డి, నాగేంద్ర, సురేష్‌రెడ్డి, ఎంపీటీసీలు జయప్రద, ఈశ్వరప్ప, మాధవరెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ కొండా మల్లికార్జున, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, నాయకులు శ్రీనివాసుల నాయుడు, నీలకంఠారెడ్డి, నాగభూషణరెడ్డి, రమేష్‌నాయక్, జయరాం నాయక్, అశోక్‌రెడ్డి, దొరస్వామి, చిదానందరెడ్డి, శ్రీనివాసులు, గోపాల్‌నాయక్, హేమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: 'అమ్మా..నేను మీ బిడ్డలాంటి వాడినే.. సమస్యలు తెలుసుకునేందుకు వచ్చాను..ఏ కష్టమొచ్చినా నాతో చెప్పండి.. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా' అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వృద్ధులు, మహిళలు, ప్రజలకు భరోసా కల్పించారు. ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగారు. మా ఇంట్లో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా మూడు, నాలుగు పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. నవరత్నాలు తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చాయని తెలియజేశారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల సంక్షేమం కోసమేనని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మన తన తారతమ్య బేధాలు లేకుండా పార్టీలు, కులాలాలకు అతీతంగా ప్రతి పథకం వలంటీర్ల ద్వారా ప్రతి గడపకూ చేకూరుతున్నాయన్నారు. సంక్షేమం తమ ప్రభుత్వ పథమని, ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. మూడేళ్లలో చేసిన అభివృద్ధిని తెలుసుకునేందుకే గడప గడపకూ మన ప్రభుత్వం పేరిట ప్రతి ఇంటికీ తిరుగుతున్నామన్నారు. గాండ్లపర్తి గ్రామంలో గురువారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపలోనూ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించారు.

పథకాల్లో ప్రతి కుటుంబానికీ లబ్ధి

ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించాలని సీఎం పదే పదే చెబుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్నా పథకాల్లో ప్రతి కుటుంబానికీ ఏదో ఒక లబ్ధి చేకూరుతుందోనన్నారు. అర్హత ఉంటే పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రజల్లో ధైర్యంగా చెప్పుకునేలా పాలనా జరుగుతుందన్నారు. రైతు ప్రభుత్వమంటే మాదే అని గర్వంగా చెప్పుకునేలా జగనన్న రైతులకు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా సామాజిక పింఛన్‌ను రూ.2,750కి పెంచినట్లు తెలిపారు. గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ దేవరకొండ రామ్మూర్తి, ట్రాన్స్‌కో ఏఈ రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఝాన్సీరాణి, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆదినారాయణ, ఎంపీటీసీ సభ్యుడు రాముడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎస్సీసెల్ మండల కన్వీనర్ నారాయణ స్వామి, స్థానిక నాయకులు డొక్కా రామచంద్ర, విజయ శంకర్, చిన్న కృష్ణారెడ్డి, బాలకృష్ణరెడ్డి, భాస్కర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెప్పారంటే చేస్తారంతే


పుట్టపర్తి అర్బన్: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

- సీఎం జగన్ మాట తప్పకుండా ఫింఛన్లు పెంచారు
- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా హామీ ఇచ్చారంటే చేసి తీరుతారుని.. మాట తప్పకుండా పింఛన్లు పెంచారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పింఛన్ వారోత్సవాల్లో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట 105 మందికి నూతన పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 1,500, మున్సిపాటీలో 105 పింఛన్లు కొత్తగా మంజూరయ్యాయన్నారు. శ్రీసత్యసాయి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎంపికైన పరకాల రమణ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ , మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్‌లు శ్రీలక్ష్మి, తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సూర్యాగౌడ్, చెరువు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి: పార్టీలు, కులాలకు అతీతంగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని, తెలుగుదేశం నేతలు, సానుభూతి పరులు కూడా నవరత్నాల్లోని పథకాలతో లబ్ధి పొందుతున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం బుక్కపట్నం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కొత్తగా 274 మందికి పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మమ్మ, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, జెట్పీటీసీ శ్రీలతారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి సిద్దరాంపురం కేశప్ప, వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు హయాంలో అన్నీ కత్తిరింపులే..

కొత్తచెరువు: నాడు తెలుగుదేశం హయాంలో సంక్షేమ పథకాల కత్తిరింపులే లక్ష్యంగా జన్మభూమి కమిటీలు పని చేశాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం కొత్తచెరువులోని మార్కెట్ యార్డులో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండల వ్యాప్తంగా 15 పంచాయతీలకు సంబంధించి కొత్తగా మంజూరైన 254 పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు రాధ, అలివేలమ్మ, గీతాబాయి, రత్నమ్మ, నరేంద్రరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, నాగభూషణ, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, దాల్‌మిల్ సూరి, ఎంపీటీసీలు సాంబశివారెడ్డి, రాము, రమణారెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: అర్హత గల పేదలందరికీ వైఎస్సార్ పింఛన్ కానుక కింద పింఛన్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో కొత్తగా మంజూరైన 170 మందికి పింఛన్ సొమ్ము అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, పింఛన్ల డీపీఎం వెంకటప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నరసారెడ్డి, మాజీ కన్వీనర్ గంగాద్రి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కన్యాకుమారి, కో–ఆప్షన్ మెంబర్ మహబూబ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలపాడులో..

ముదిగుబ్బ: మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.లత, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు

ఆస్పత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం


రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తనకల్లు: స్థానిక 30 పడకల ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. గురువారం ఆస్పత్రిలో నిర్వహించిన హెడీఎస్ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో డాక్టర్లతో పాటు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు, ఫీజీషియన్, సర్జన్, గైనకాలజిస్ట్, డెంటిస్ట్, అనస్తీషియా డాక్టర్లతో మరో ఇద్దరు వైద్యులతో కలిపి మొత్తం ఏడుగురు డాక్టర్లను నియమించామన్నారు. అలాగే మరో ఏడుగురు స్టాఫ్ నర్సులు విధుల్లో ఉన్నట్లు తెలిపారు. రాత్రి సమయాల్లోనూ డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. కాన్పులన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చూడాలని వైద్యులకు సూచించారు. దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి అదనపు భవనాలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. నూతన భవనంలో రోగుల కోసం మరో 20 పడకలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం వార్డులో ఉన్న రోగులతో మాట్లాడి, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, డీడీఓ డాక్టర్ ముబిషీరా, ఎంపీడీఓ పూల నరసింహులు, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్‌దేశాయ్, వినోద్ పాల్గొన్నారు.

పరామర్శ

పెద్ద కడపలవాండ్లపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన గంగిరెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి గురువారం పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మృతుడి కుమారుడు సూర్యనారాయణరెడ్డి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఇంటింటికీ నీరందించడమే లక్ష్యం


మాట్లాడుతున్న జలజీవన్ మిషన్ జిల్లా మేనేజర్ నాగాంజన్‌రెడ్డి

గాండ్లపెంట: ప్రతి ఇంటికి మంచినీరు అందించడమే జలజీవన్ ప్రాజెక్టు లక్ష్యమని ప్రాజెక్టు జిల్లా మేనేజర్ నాగాంజన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తాతం జగన్మోహన్ అధ్యక్షతన సర్పంచ్, సచివాలయ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో జలజీవన్ (హర్ ఘర్ జల్) ప్రతి ఇంటికీ నీరు అనే అంశంపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా 2024 ఏడాదిలోపు జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికీ మంచినీరు అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు అమలుకు గ్రామాల్లో నీటి పారిశుధ్య కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రజలకు అందుతున్న నీటికి నాణ్యతా పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అంజినప్ప, ఈఓఆర్డీ సునిత, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మెల్సీ ఓటరు జాబితా పంపిణీ

కదిరి అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గ ఓటరు జాబితాను ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి గురువారం తనకల్లు మండలంలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులకు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఓటరు జాబితాలోని ఓటర్లను కలసి పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలకు 10 రోజుల ముందు వరకూ గ్రాడ్యుయేట్ అభ్యర్థులు ఓటరుగా నమెదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్, ఎమ్మెల్సీ ఎన్నికల కో–ఆర్డినేటర్ వెన్నపూస విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ టౌన్ కమిటీ ఎంపిక


వేణుగోపాల్, వైఎస్సార్‌సీపీ టౌన్ కమిటీ అధ్యక్షుడు

నల్లమాడ: నల్లమాడ వైఎస్సార్‌సీపీ టౌన్ కమిటీని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో గురువారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవ రెడ్డి ప్రకటించారు. నూతన కమిటీలో అధ్యక్ష, ఉపాధ్యక్షులతో పాటు మరో 18 మందికి చోటు కల్పించారు. వైఎస్సార్‌సీపీ టౌన్ కమిటీ అధ్యక్షుడిగా కే.వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా బి.మంజునాథ్, ప్రధాన కార్యదర్శులుగా డి.శ్రీనివాసరెడ్డి, ఎస్.అనిల్‌బాషా, కోశాధికారిగా అన్వర్‌బాషా, కార్యదర్శులుగా లక్ష్మీనారాయణ, మనోజ్ కుమార్, లక్ష్మీదేవి, కార్యవర్గ సభ్యులుగా సత్యప్ప, ఈశ్వరయ్య, షబ్బీర్, రఫీ, రాజశేఖర్, లోకేష్, ఆనంద్, శ్రీరాములు, రవీంద్ర, ఆనంద్‌కుమార్, వెంకటేశులు, శివయ్యను ఎంపిక చేశారు.

ఈ–పంట నమోదు తప్పనిసరి

ఎన్‌పీకుంట: రబీ సీజన్‌లో రైతులు సాగుచేసే పంటలన్నింటికీ ఈ–పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి లోకేశ్వరరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని పెడబల్లి, పి కొత్తపల్లి, గొకనపల్లి, వెలిచలమల సచివాలయాల పరిధిలోని ఆర్బీకే సిబ్బంది నమోదు చేస్తున్న రబీ ఈ–పంట నమోదును పరిశీలించారు. ఆయా పంచాయతీల్లో రైతులు సాగు చేసిన వివిధ పంటలను పరిశీలించి, సూచనలిచ్చారు. పంట నమోదు చేసుకుంటే కలిగే లాభాలను వివరించారు. ఏ ఒక్కరైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పంట నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని వివరించారు. ఆర్బీకే సిబ్బంది క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.

ఓటర్ల జాబితా విడుదల

ధర్మవరం: నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ఓటర్ల జాబితాను గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ తిప్పేనాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం ఓటర్లు 2,34,172 మంది ఉండగా అందులో పురుషులు 1,16,541, స్త్రీలు 1,17,612, ఇతరులు 19 మంది ఉన్నారన్నారు. ఫారం–6 దరఖాస్తులు 3727 అందగా.. 3199 ఆమోదించారు. 518 తిరస్కరించడం జరిగిందన్నారు. ఫారం –7లో 12,644కు గాను 11,003 తొలగించుట, 1641 తిరస్కరించడం జరిగిందన్నారు. గత సంవత్సరం ఓటర్ల జాబితాతో పోల్చుకుంటే మూడు శాతం తగ్గిందన్నారు.

సామకోటికి జాతీయ సమైక్యత అవార్డు

పుట్టపర్తి: పుట్టపర్తికి చెందిన సామకోటి ఆదినారాయణను పెనుకొండ దర్గా కమిటీ వారు జాతీయ సమైక్యత పురస్కారంతో సత్కరించారు. బుధవారం రాత్రి పెనుకొండ దర్గాలో జరిగిన ఓ కార్యక్రమంలో సామకోటికి పురస్కారం అందజేశారు. గత కొన్నేళ్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తనకు పెనుకొండ దర్గా వారు పురస్కారం అందించడం సంతోషంగా ఉందని ఆదినారాయణ పేర్కొన్నారు.

వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు..

ధర్మవరం అర్బన్: పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రిజ్వాన్ బాషాకు జాతీయ విశిష్ట సేవా పురస్కారం దక్కింది. పెనుకొండ దర్గా ఉరుసు సందర్భంగా గురువారం పీఠాధిపతి తాజ్‌బాబా చేతుల మీదుగా రిజ్వాన్ బాషా పురస్కారం అందుకున్నారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

ధర్మవరం రూరల్: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంఈఓ సుధాకర్ నాయక్ భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని మోడల్ స్కూల్, ఓబుళనాయనపల్లి, ఓబుళనాయనపల్లి తండా, సి.బత్తలపల్లిలోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రిజిష్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా పాఠాలు బోధించాలని సూచించారు.

క్లుప్తంగా

సీఎస్‌ను కలిసిన ఏపీపీఎస్సీ సభ్యుడు


సీఎస్ జవహర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏపీపీఎస్సీ సభ్యుడు జీవీ సుధాకర్‌రెడ్డి

కదిరి అర్బన్: విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డిని ఆయన ఛాంబర్‌లో బుధవారం ఏపీపీఎస్సీ సభ్యుడు జీవీ సుధాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎస్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఏపీ చీఫ్ సెక్రటరీగా జవహర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీపీఎస్సీకి సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.

నేడు నూతన పింఛన్ల పంపిణీ

నల్లచెరువు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆధ్వర్యంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ శకుంతల గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

వైఎస్సార్ బీమా చెక్కు అందజేత

నల్లచెరువు: పెద్దయల్లంపల్లికి చెందిన గుత్తా చెంగలరాయుడు గతేడాది నవంబర్ నెలలో గుండెపోటుతో మృతి చెందాడు. వైఎస్సార్ బీమా పథకం ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును గురువారం మృతుడి భార్య గుత్తా యశోదమ్మకు కార్యదర్శి రమణప్ప నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ హనుమంతు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, మంజునాథ, హరి, వెంకటరమణ, వలంటీర్ నరేంద్ర పాల్గొన్నారు.

కల్పలతారెడ్డి నియామకంపై హర్షం

కదిరి అర్బన్: వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా తమటం కల్పలతారెడ్డిని తిరిగి నియమిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడంపై ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సుదర్శన్, శివయ్య తదితరులు గురువారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. శాసన మండలి ఎన్నికల్లో పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

గాండ్లపెంట: స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయంలో గురువారం రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీని ఎంఈఓ కృష్ణానాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు రామ్మోహన్, నాయకులు చక్రపాణి, షౌకర్ణో, ఫయాజ్‌అలీ, శివారెడ్డి, ప్రసాద్, గౌరిశంకర్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, సాయి, రాయుడు, మాధవి, అనిత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నిడిమామిడిలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

పుట్టపర్తి అర్బన్: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జోత్స్న, 104 వైద్యాధికారి మురళీ నాయక్ సూచించారు. గురువారం మండల పరిధిలోని నిడిమామిడి గ్రామాన్ని వైద్యాధికారులు సందర్శించారు. పాఠశాలలో ఓపీ నిర్వహించి, రోగులకు వైద్యం అందించి మందులు అందజేశారు. ప్రతి ఒక్కరూ తగిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నగేష్, సూపర్‌వైజర్లు వెంకటరమణ, చంద్రకళ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీఎఫ్ మరింత బలోపేతం

పుట్టపర్తి అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌టీఎఫ్ మరింత బలోపేతం అవుతుందని వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు తెలిపారు. వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిని ప్రకటించడంతో సీఎం వైఎస్ జగన్‌కు ప్రధాన కార్యదర్శి పీవీ రమణారెడ్డి, నాయకులు శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, ఇంద్రప్రసాద్ రెడ్డి, జయరామిరెడ్డి, శివయ్య, గంగాధర్‌రెడ్డి, రామకృష్ణ, కేశవరెడ్డి, రాజేష్, పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కనగానపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో పొందుతున్న కనగానపల్లి అంకే రామాంజనేయులు (32) గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు మండల కేంద్రానికి చెందిన రామాంజనేయులు ఆదివారం రాత్రి మామిళ్లపల్లి నుంచి కనగానపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై, తీవ్రంగా గాయపడ్డాడు. అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. పరిస్థితి విషమించి ఆస్పత్రిలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య భూలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, మండల నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

8న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: స్థానిక కోట మున్సిపల్ పాఠశాలలో ఈనెల 8వ తేదీ నిర్వహించనున్న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రోటరీక్లబ్ సభ్యులు వెంకటేశులు, జయసింహా, క్యాంపు చైర్మన్ నరేంద్రరెడ్డి, సత్రసాల ప్రసన్నకుమార్, బీవీ చలం, శివయ్య తెలిపారు. స్థానిక రోటరీక్లబ్‌లో గురువారం వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.

కనకదాస విగ్రహ ఏర్పాటుకు కృషి

ధర్మవరం అర్బన్: పట్టణంలో కనకదాస విగ్రహ ఏర్పాటుకు కృషి చేద్దామని, ఇందుకు అందరూ సహకరించాలని భాగ్యలక్ష్మి సిల్క్ హౌస్ యజమాని రాధాకృష్ణ సూచించారు. స్థానిక గిర్రాజు కాలనీలో కనకదాస ఉపాధ్యాయ, విద్యా సంక్షేమ సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం కనకదాస ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షుడు గవ్వల గోవిందు, అధ్యక్షుడు ఈశ్వరయ్య, నాయకులు బాలగొండ చంద్రమోహన్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలయ్య, వెంకట్రాముడు, రమేష్, ఓబిలేసు, రామంజి, నాగభూషణ, మల్లికార్జున, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం


విరాళం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు రామకృష్ణారెడ్డి

కనగానపల్లి: చెన్నేకొత్తపల్లి మండలంలోని హరియాన్ చెరువులో కొత్తగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి న్యామద్దెలకు చెందిన కె. రామకృష్ణారెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. రెండు రోజుల క్రితం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని శివస్వాములు శివాలయ నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే స్పందించి ఆలయ నిర్మాణానికి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేయాలని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు రామకృష్ణారెడ్డిని ఆదేశించారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి: మండలంలో ఖరీఫ్ సీజన్‌లో ఈదుల ముష్టూరు, రాఘవంపల్లి, బత్తలపల్లి గ్రామాల్లో సాగు చేసిన కంది పంటలో డాక్టర్ వైఎస్సార్ ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్, పీఎంఎఫ్‌బీవై కింద పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈదుల ముష్టూరులో సర్వే నెంబర్ 162–2ఏలో ప్రశాంత్ పొలంలో, రాఘవంపల్లిలోని సర్వే నెంబర్ 61–బీలో మేకల కుమార్ పొలంలో, బత్తలపల్లిలోని సర్వే నెంబర్ 465–2లో బలరాముడు, సర్వే నెంబర్ 204లో ఫర్వీన్ పొలంలో 10 X10 మీటర్ల కొలతల్లో పంట దిగుబడిని లెక్కించామని ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ తెలిపారు. కార్యక్రమంలో ఏఓ ఓబిరెడ్డి, ఏఈఓ వీరాంజనేయులు, ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ కో–ఆర్డినేటర్ షర్ఫుద్దీన్, వీఏఏ నిఖిత కుమారి, వీహెచ్ఏ సత్యనారాయణ, వీహెచ్ఏ హసీనా పాల్గొన్నారు.